A1TV NEWS

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక


సంచిక :01 సంపుటి : 64 శనివారం - సెప్టెంబర్ 02 2023 పేజీలు 4. వేల :4 /

# కౌలు రైతులకు 'వైయస్ఆర్ రైతు భరోసా'

# రూ.109.74 కోట్లు జమ.

## -ఏ సీజన్లో పంట నష్టం జరిగితే అదే సీజన్ లో సాయం అందిస్తున్నాం: సీఎం జగన్

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 1:
ఈ నాలుగేళ్లలో వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు మన రాష్ట్రంలో చూడగలిగాం.
రాష్ట్రంలో కౌలు రైతులకు రైతుభరోసా నిధులు నేడు విడుదల అయ్యాయి. తాడేపల్లిలోని సీఎం కార్యాలయం నుంచి సీఎం వర్చువల్‌గా బటన్ నొక్కి నిధుల్ని జమ చేశారు. మన రాష్ట్రంలోని 1,46,324 మంది కౌలు రైతులకు రూ.109.74 కోట్లు జమ చేసినట్లు సీఎం జగన్ పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కౌలు రైతులకు తోడుగా నిలబడే ప్రభుత్వం బహుశా ఎక్కడా లేదేమమోనని, దేశంలోనే తొలిసారిగా కౌలు రైతులతో పాటు దేవదాయ, అటవీ భూములను సాగు చేస్తున్న వాస్తవ సాగుదారులకు కూడా వైఎస్సార్ రైతు భరోసా పథకాన్ని వర్తింపచేస్తోందని అని సీఎం తెలిపారు. పంట హక్కు సాగు పత్రాలు పొందిన వారిలో




అర్హులైన.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కౌలుదారులు, అలాగే.. దేవదాయ భూములను సాగు చేస్తున్న రైతులకు ఒక్కొక్కరికి రూ.7,500 చొప్పున సాయం పంపిణీ చేస్తోందని చెప్పారు. 2023%--%24 సీజన్‌కు సంబంధించి తొలి విడత పెట్టుబడి సాయం ఇదని రైతులకు సాయం చేయటం చాలా ఆనందంగా ఉందని అన్నారు.

మిగతాది 2లో...



### అమరావతి ఆర్5 జోన్ పై సుప్రీంకోర్టులో

## ఏపీ ప్రభుత్వానికి చుక్కెదురు

అమరావతిలోని ఆర్5 జోన్ విషయంలో ఏపీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో షాక్ తగిలింది. ఆర్5 జోన్ పై ఏపీ హైకోర్టు ఆర్డర్ పై స్టే విధించేందుకు సుప్రీంకోర్టు ధర్మాసనం నిరాకరించింది. అలాగే ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. వివరణ ఇచ్చేందుకు ప్రతివాదులకు మూడు వారాల గడువిస్తూ తదుపరి విచారణను నవంబర్ నెలకు వాయిదా వేసింది. ఆర్5 జోన్ లో ఇళ్ల నిర్మాణాలను ఆపేయాలంటూ హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. హైకోర్టు ఉత్తర్వులను ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణం కోసమే ఆర్5 జోన్ లో ఈ ప్రాజెక్టును చేపట్టామని ధర్మాసనానికి ప్రభుత్వం తరపు లాయర్ తెలిపారు. అయినప్పటికీ హైకోర్టు ఆర్డర్ పై స్టే ఇచ్చేందుకు సుప్రీం నిరాకరించింది

# ప్రభుత్వంతో కలిసి పని చేస్తాం

## -: జగన్‌ను కలిసిన యూనిసెఫ్ టీమ్

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని యూనిసెఫ్ ఫీల్డ్ ఆఫీస్ చీఫ్ జెలాలెం బీ టఫాస్సే (ఏపీ, కర్ణాటక, తెలంగాణ) సీఎం క్యాంప్ కార్యాలయంలో కలిశారు. గ్రామ, వార్డు సచివాలయాలకు అనుసంధానంగా వైద్య, ఆరోగ్య రంగంలోని వివిధ స్థాయుల్లో ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు.ప్రైమరీ హెల్త్ కేర్‌లో మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్స్(ఎంఎల్‌హెచ్‌పీలు), ఫ్యామిలీ ఫిజీషియన్, ఆశా, అంగన్వాడీ వర్కర్స్, ఏఎన్ఎంలు, హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్స్ వంటి వివిధ స్థాయుల్లో ప్రభుత్వానికి అవసరమైన విధంగా తోడ్పాటు ఇచ్చేందుకు యూనిసెఫ్ ముందుకొచ్చింది.వివిధ రంగాల్లో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఈ బృందంతో సీఎం జగన్ చర్చించారు. ఆరోగ్య సురక్ష పేరుతో త్వరలో ఓ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఏపీని చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ స్టేట్‌గా తీర్చిదిద్దనున్నట్లు వెల్లడించారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో ముందుకెళ్తున్న తీరును సీఎం వివరించగా, యూనిసెఫ్ యూనిసెఫ్ ఫీల్డ్ ఆఫీస్ చీఫ్ అభినందించారు.చిన్నారుల ఆరోగ్యానికి సంబంధించి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, వారికి అందజేస్తున్న పౌష్టికాహారం, యాక్షన్ ప్లాన్, మహిళా రక్షణ, గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా పర్యవేక్షణ, మహిళా పోలీసుల ద్వారా మహిళలు, చిన్నారులపై జరిగే అఘాయిత్యాలను అరికట్టడం వంటి కీలక అంశాలపై రాష్ట్ర ప్రభుత్వానికి అవసరమైన సాయం అందిస్తామని యూనిసెఫ్ టీమ్ తెలిపింది.ఈ సమావేశంలో యూనిసెఫ్ హెల్త్ స్పెషలిస్ట్ డాక్టర్ ఆర్పీ శ్రీధర్, యూనిసెఫ్ సోషల్ బిహేవియర్ చేంజ్ స్పెషలిస్ట్ సీమ, సీఎం చీఫ్ ఎగ్జిక్యూటివ్ డాక్టర్ సమీర్ శర్మ, సీఎం స్పెషల్ సీఎస్ డాక్టర్ పూనం మాలకొండయ్య, మహిళా, శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి జి జయలక్ష్మి, మహిళా, శిశు సంక్షేమ శాఖ కమిషనర్ జానకి పాల్గొన్నారు



# ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్‌కు అరుదైన గౌరవం...

## - అభినందించిన ప్రధాని మోదీ


ఈ ఏడాది గ్లోబల్ ఫైనాన్స్ సెంట్రల్ బ్యాంకర్ రిపోర్ట్ కార్డ్స్ లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) గవర్నర్ శక్తికాంత దాస్ కు ఏ ప్లస్ ర్యాంకు లభించింది. ఏ ప్లస్ ర్యాంకు ముగ్గురికి లభించగా, ఆ ముగ్గురిలో శక్తికాంత దాస్ అగ్రస్థానంలో నిలిచారు. రెండో స్థానంలో స్విట్జర్లాండ్ సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ థామస్ జె జోర్డాన్, మూడో స్థానంలో వియత్నాం సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ ఎన్గుయెన్ థి హాంగ్ నిలిచారు. ఈ విషయాన్ని ఆర్బీఐ సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. శక్తికాంత దాస్ కు అరుదైన ఘనత దక్కడం పట్ల ఎంతో సంతోషిస్తున్నామని పేర్కొంది. దీనిపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. "ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ కు శుభాభినందనలు. భారతదేశానికి ఇవి గర్వించదగిన క్షణాలు. శక్తికాంత దాస్ కు లభించిన ఘనత ప్రపంచ వేదికపై మన ఆర్థిక ఆధిపత్యాన్ని ప్రతిబింబిస్తోంది. శక్తికాంత దాస్ అంకితభావం, దార్శనికత దేశ పురోగతి తీరును మరింత బలోపేతం చేస్తాయని ఆశిస్తున్నాను" అంటూ వివరించారు.



# టార్గెట్ గుడివాడ...

## - గెలిచి తీరాల్సిందేన్న చంద్రబాబు

టీడీపీ అధినేత చంద్రబాబు గత కొన్ని రోజులుగా అసెంబ్లీ నియోజకవర్గాల్లో టీడీపీ నేతల మధ్య సమన్వయం కుదర్చడంపై దృష్టి సారించారు. అనకాపల్లి, కైకలూరు, యలమంచిలి, కందుకూరు, గుంతకల్లు నియోజకవర్గాల పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు.
గుడివాడ టీడీపీ నేతలతోనూ చంద్రబాబు సమావేశం అయ్యారు. గుడివాడలో గెలుపే టీడీపీ టార్గెట్ అని స్పష్టం చేశారు. త్వరలోనే గుడివాడ అభ్యర్థిని ఖరారు చేస్తామని, పార్టీ కోసం కష్టపడే వ్యక్తినే ఎంపిక చేస్తామని చెప్పారు. గుడివాడలో విజయం కోసం పార్టీ నేతలు ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం ఎవరెంత కష్టపడుతున్నారో తన వద్ద నివేదిక ఉందని చంద్రబాబు స్పష్టం చేశారు.
అటు, అనకాపల్లి నియోజకవర్గ పరిస్థితులపై ఆగ్రహం వెలిబుచ్చారు. నేతల తీరు ఇలాగే ఉంటే తాను కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. మాజీ శాసనసభ్యుడు పీలా గోవింద్, మాజీ ఎమ్మెల్సీ నాగజగదీశ్వరరావు వర్గాలు సఖ్యతతో ముందుకు పోవాలని స్పష్టం చేశారు. గ్రూపులు కడితే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోనని తెగేసి చెప్పారు.
ప్రకాశం జిల్లా కందుకూరు నియోజకవర్గ నేతల మధ్య అభిప్రాయభేదాలను కూడా చంద్రబాబు పరిష్కరించారు. గుంతకల్లు నియోజకవర్గ ఇన్చార్జి జితేందర్ గౌడ్ పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మరింత మెరుగ్గా పనిచేయాలని స్పష్టం చేశారు.



# ప్రతి కుటుంబం సంతోషంగా ఉండటమే వైసిపి ప్రభుత్వం లక్ష్యం.-ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి

ఆంధ్రప్రగతి నంద్యాల సెప్టెంబర్ 1: నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 30వార్డు ఎమ్మెస్ నగర్ నందు 144వ రోజు వార్డ్ ఇంచార్జ్ రామచంద్రుడు వార్డు కౌన్సిలర్ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి పాల్గొని వార్డులో ప్రతిగడప తిరుగుతూ అక్కడి సమస్యలను మరియు సంక్షేమ అభివృద్ధిపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు ప్రజలు వైఎస్ఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి సంక్షేమ పథకం ఇంటి వద్దకే అందించడం ఎంతో సంతోషంగా ఉందని అలాగే పింఛన్1వతేది ఉదయన్నే పింఛన్లు అందిస్తున్నందుకు జగనన్నకు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్ప రవి రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి కేవలం శంకుస్థాపనలకే పరిమితమైందని వైఎస్ఆర్ ప్రభుత్వంలో మాట తప్పని మడమ తిప్పని నేతగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో పట్టణంలో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. శంకుస్థాపన చేయడమే కాకుండా ప్రారంభోత్సవాలు కూడా తామే చేస్తుండం గర్వంగా ఉందని అన్నారు. పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిరాటంకంగా సాగుతున్నాయన్నారు. ప్రజా అవసరాలను తీర్చేయడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించిన పలు సమస్యను పరిష్కరిస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఏపీఎస్పీడీసీఎల్ శశికళ రెడ్డి వార్డ్ వైసిపి నాయకులు కృష్ణారెడ్డి, రామకృష్ణ, తులసి, దివాకర్, రవి, శంకర్, లోకేష్, మధు, చౌటు, రాజేష్ ,మరియు మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ, భాస్కర్ రెడ్డి, కిరణ్, దండే సుధాకర్, అధికారులు వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు.

# శ్రీ గురు రాఘవేంద్ర ఆరాధన మహోత్సవంలు.


ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబరు1: నంద్యాల పట్టణం బయటిపేటలో వెలిసిన శ్రీ ఆంజనేయ కోదండరామ స్వామి దేవస్థానం ఆవరణంలో గల శ్రీ గురు రాఘవేంద్ర స్వామి 352 ఆరాధన మహోత్సవములు ఈరోజు అనగా.1.9.2023 వ తేదీ శుక్రవారం రోజున మధ్య ఆరాధన.2.9.23. శనివారం రోజున ఉత్తరారాధన కార్యక్రమంలో నిర్వహించబడును. ఈరోజు అనగా శుక్రవారం రోజు. మధ్య ఆరాధన సందర్భంగా స్వామి వారి బృందావనం నకు ఉదయం 7.30 నిమిషములకు స్వామివారికి పూజాది కార్యక్రమం ప్రారంభించడం జరిగినది. స్వామి వారి బృందావనమునకు పంచామృత అభిషేకములు జరిగినవి. ఈ కార్యక్రమం శ్రీ గురు రాఘవేంద్ర స్వామి ప్రధాన అర్చకులు శ్రీ ఎం విట్టల్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగినది. అభిషేకం తదనంతరం స్వామివారి బృందావనమునకు ప్రత్యేక పూల అలంకరణ సేవ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో. శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం. అర్చకులుశ్రీ ప్రహల్లాదవరద స్వామి. ఉత్తరాది మఠం అర్చక స్వాములు సుధీంద్రాచార్యులు పాల్గొని పూజారి కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది. పూజారి కార్యక్రమం తదనంతరము స్వామివారికి మహా నైవేద్యము. మరియు మహా మంగళహారతి ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమానికి దేవస్థానం మాజీ చైర్మన్ శ్రీ చెన్నా వెంకటేశ్వర్లు ధర్మకర్తల సభ్యులు. పుర ప్రముఖులు మరియు భక్తులు విరివిగా పాల్గొనడం జరిగినది స్వామి వారి దర్శనకు వచ్చినటువంటి భక్తాగ్రేషులకు స్వామివారి తీర్థ ప్రసాదములు ఇవ్వడం జరిగినది అని దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి రామాంజనేయ శర్మ తెలియజేశారు.



# కౌలు రైతులకు వైఎస్సార్ రైతు భరోసా క్రింద రూ.7.14 కోట్లు జమ.

**- జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్**

ఆంధ్రప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 01: దేశంలో ఎక్కడా లేనివిధంగా కౌలు రైతులు, దేవాదాయ భూములు సాగు చేసుకునే రైతులకు వరుసగా ఐదవ ఏడాది మొదటి విడతగా జిల్లాలో వైఎస్సార్ రైతు భరోసా క్రింద అర్హులైన 9,521 మందికి రూ.7.14 కోట్లు జమ చేశామని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ తెలిపారు.



శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో వర్చువల్ ద్వారా తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి కౌలు రైతులకు వైయస్సార్ రైతు భరోసా కింద ఆర్థిక సహాయాన్ని జమ చేసే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వంగాల భరత్ కుమార్ రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మైనారిటీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారు హబీబుల్లా, మార్క్ ఫెడ్ చైర్మన్ పి.పి నాగిరెడ్డి, కేడీసీసీ బ్యాంక్ ఛైర్పర్సన్ ఎస్వీ.విజయ మహేశ్వరి, ఏపియస్పిడీసిఎల్ డైరెక్టర్ శశికళా రెడ్డి, నంద్యాల ఎంపిపి ప్రభాకర్, జెడ్పీటీసీ గోకుల్ రెడ్డి, డిఆర్ఓ పుల్లయ్య, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ వరుసగా ఐదో ఎడాది మొదటి విడతగా కౌలు రైతులకు వైయస్సార్ రైతు భరోసా క్రింద అర్హులైన 9,521 మంది రైతన్నలకు రూ.7.14 కోట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి జమ చేశారన్నారు. అలాగే ఈ ఏడాది జూన్ మాసం 7, 8 తేదీలలో కురిసిన భారీ వర్షానికి 504 హెక్టార్లలో పంట నష్టపోయిన 805 మంది రైతులకు ఇన్పుట్ సబ్సిడీ క్రింద రూ.1.26 కోట్లు జమ చేయడం జరిగిందన్నారు. దీంతోపాటు ఈ క్రాఫ్ బుకింగ్, పంటల భీమా ప్రీమియం, వైయస్సార్ యంత్ర సేవ పథకం కింద పరికరాలు, నాణ్యమైన విత్తన సరఫరా, సీడ్ విలేజ్ ప్రోగ్రాం తదితర కార్యక్రమాల లబ్ధిని కూడా రైతులకు అందిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు.

# దళిత బంధు కాదు దగా బంధు, బిఆర్ఎస్ పార్టీకి ఆకర్షణ బంధు.

**- వైయస్సార్ తెలంగాణ పార్టీ అధికార ప్రతినిధి బొర్గి సంజివ్**

కంగ్టి) మండల కేంద్రంలోని చౌరస్తా దగ్గర జంగి కె గ్రామస్తులతో కలిసి ధర్నా నిరసన కార్యక్రమం చేపట్టిన వైయస్సార్ తెలంగాణ పార్టీ అధికార ప్రతినిధి బొర్గి సంజివ్ ఈ సందర్భంగా బొర్గి సంజీవ్ మాట్లాడుతూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు జంగి కే గ్రామస్తులతో కలిసి రోడ్డెక్కారు దళితుల పేరు చెప్పుకొని రాజకీయాలు చేస్తున్న ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అధికారాన్ని ఏలుతున్నారని ఎద్దేవా చేశారు జంగి కే గ్రామానికి మూడు కుటుంబాలకే దళిత బంధు ఇస్తున్నారని అవి కూడా ఎమ్మెల్యే, సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పిటిసి అనుచరులకు ఇస్తున్నారని,మహిళలు రోడ్ ఎక్కారు అర్హులు కాని వాళ్ళకి ఇస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు ఇస్తే అందరికీ ఇవ్వండి లేదంటే ఆపేయండి అని అన్నారు జంగి కె ఓట్ల కోసం వస్తే తరిమి కొడతామని జంగి కె గ్రామస్తులు హెచ్చరించారు కంగ్టి మండల చుట్టుపక్కల గ్రామాలలో ఇదే దుస్థితి ఉందని ఎద్దేవా చేశారు బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు సంక్షేమ పథకాలు గుర్తుకొస్తున్నాయని మండిపడ్డారు ముఖ్యంగా దళిత బంధు దళితులకు మోసం చేసే బంధు అన్నారు, దళితునికి మూడెకరాల భూమి ఎటు పాయే డబుల్ బెడ్ రూమ్ ఎటు పోయే గృహలక్ష్మి రుణమాఫీ రకరకాల పథకాలు అంటూ దళితునికి మోసం చేస్తున్నారు అని అన్నారు ఇప్పటికైనా అర్హులైన నిరుపేద దళిత కుటుంబాలకు గ్రామ సభల ద్వారా ఎన్నిక చేసి అర్హులైన దళితులకు దళిత బంధు ఇవ్వాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జంగి కే గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు




# కౌలు రైతులకు 'వైయస్ఆర్ రైతు భరోసా' రూ.109.74 కోట్లు జమ.

మనందరి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో భూ యజమానులకు వైయస్ఆర్ రైతు భరోసా కింద ఏటా.. రూ.13,500 చొప్పున పెట్టుబడి సాయాన్ని అందిస్తోందని, మే నెలలో రూ.7,500, అక్టోబర్లో రూ.4 వేలు, జనవరిలో రూ.2 వేలు చొప్పున మూడు విడతల్లో ఈ సాయాన్ని జమ చేస్తోందని రైతన్నలు బాగుండాలనే ఈ పథకం చేపట్టినట్లు సీఎం వివరించారు. ఇప్పటివరకు 5,38,227 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన కౌలుదారులు, 3,99,321 మంది అటవీ భూమి సాగుదారులకు నేటితో మొత్తం రూ.1,122.85 కోట్ల పెట్టబడి సాయం అందించామని తెలిపారు. మొత్తంగా అందరికీ కలిపి ఇప్పటి వరకు పథకం ద్వారా 52.57 లక్షల రైతు కుటుంబాలకు రూ.31,005.04 కోట్ల మేర పెట్టుబడి సాయాన్ని అందించామని సీఎం పేర్కొన్నారు.

ఏ సీజన్లో పంట నష్టం జరిగితే అదే సీజన్ లో సాయం అందిస్తున్నాం

ఫడ్ రిలీఫ్ కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే రూ. 38కోట్లతో రైతులకు సాయం చేశామని, వరదల వల్ల నష్టపోయిన రైతన్నలకు నారుమడులు, నాట్లు వేసిన పొలాల రైతులందరికీ వెనువెంటనే వారిని ఆదుకుంటున్నామని సీఎం పేర్కొన్నారు. రైతుల పక్షపాత ప్రభుత్వంగా ఈ 50 నెలల కాలంలోనే విప్లవాత్మక మార్పులు మన రాష్ట్రంలో చూడగలిగామని తెలిపారు. "ఏ పంట వేసినా ఈ క్రాప్, ఇన్సూరెన్స్ నమోదవుతోంది. రైతులు కట్టాల్సింది కూడా రాష్ట్ర ప్రభుత్వమే కడుతోంది. రైతులకు ఉచిత పంటల బీమా 9 గంటల పాటు పగటిపూటే ఇచ్చే కార్యక్రమం జరుగుతోంది. మనం అధికారంలోకి వచ్చిన తర్వాత పగటిపూటే 9 గంటలు కరెంటు ఇవ్వాలంటే రూ.1,700 కోట్లు పెట్టి ఫీడర్లు అప్గ్రేడ్ చేయాలని డిపార్ట్మెంట్ చెబితే ఆ డబ్బు పెట్టి ఫీడర్లను అప్గ్రేడ్ చేసి పగటిపూటే కరెంటు ఇస్తున్నాం. కేవలం ఈ నాలుగు సంవత్సరాల మనందరి ప్రభుత్వంలో జరిగిన మార్పులకు తార్కాణం. ఇవన్నీ మన కళ్ల ఎదుటే కనిపిస్తున్నాయి."- సీఎం జగన్

## పోలీసు కానిస్టేబుల్ సుభాన్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన 2013 బ్యాచ్ పోలీసులు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 1:

ఉమ్మడి కర్నూలు జిల్లాలో 2013 సంవత్సరంలో పోలీసు కానిస్టేబుల్ గా నియమించబడిన డి.సుభాన్ %బా/శీ% లక్ష్మి వుసేన్ గారు చాగలమర్రి ,ఉయ్యాలవాడ పోలీసు స్టేషన్ లలో పనిచేసి మంచిపేరు సంపాదించుకున్నాడు.కానీ అనుకోని విదంగా 2023 సంవత్సరంలో అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది. సుభాన్ కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడకుండా ఉండుటకు మరియు అతని పిల్లల భవిష్యత్ కు కొరకు 2013 బ్యాచ్ కి చెందిన పోలీసు కానిస్టేబుల్లు అందరూ కలిసి 2,58,200 /- రూపాయలను అతని పిల్లల పేరున ఫిక్స్డ్ డిపాజిట్ చేసి దానికి సంబందించిన పత్రాలను నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి చేతుల మీదుగా జిల్లా పోలీసు కార్యాలయంలో అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ 2013 బ్యాచ్ కి చెందిన పోలీసు కానిస్టేబుల్లు అందరూ కలిసి తనతోటి పోలీసు కానిస్టేబుల్ పై మరియు అతని కుటుంబం పిల్లలపై మీరు చూపించిన అభిమానం చాలా గొప్పదని 2013 బ్యాచ్ కి చెందిన పోలీసులను జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ కార్యాక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీజి.వెంకట రాముడు,స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి సంతోష్ గారు పాల్గొన్నారు.

# తెలంగాణలో చెల్లని రూపాయి కెసిఆర్

**-రాష్ట్రంలో పాలన చేతగాక విమర్శలా: లక్ష్మణ్**

హైదరాబాద్,సెప్టెంబర్1

తెలంగాణలో చెల్లని రూపాయి కెసిఆర్ అని బిజెపి ఎంపి డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. సీఎం కేసీఆర్ ఇంట గెలవకుండా రచ్చ కెళ్తున్నారనిలక్ష్మణ్ అన్నారు. స్థానిక సమస్యలు పరిష్కరించకుండా ముఖం చాటు చేస్తున్న కెసిఆర్.. జాతీయ రాజకీయాలు అంటూ ఇంతకాలం ఆర్భాటాలు చేశారని, ఆఖరుకు తను కలుసుకున్న పార్టీల నేతలే కెసిఆర్ను దూరం పెట్టారని ఎద్దేవా చేశారు. దేశంలోని నేతల చుట్టూ తిరిగి కేసీఆర్ తెలంగాణా పరువు తీశారన్నారు. కేసీఆర్ అభాసు పాలయ్యారని.. తెలంగాణలో అనేక సమస్యలతో సతమతమవుతుంటే కేసీఆర్ పట్టింపు లేకుండా ఉన్నారని అన్నారు. అయినా కేసీఆర్ కాంగ్రెస్కు దగ్గర కావాలని ఆరాట పడుతున్నారని అన్నారు. తెలంగాణ అమరవీరుల కుటుంబాలను సీఎం కేసీఆర్ ఎందుకు ఆదుకోవడంలేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే కేసీఆర్ పట్టించు కోవడంలేదని సీరియస్ అయ్యారు. ప్రగతి భవన్, ఫాంహౌస్ కే పరిమితమైన కేసీఆర్ అదే ప్రపంచ మనుకుంటున్నారని.. ఇప్పుడు దేశ రాజకీయమంటూ కొత్త నాటకం ఆడుతున్నారని ఎద్దేవా చేశారు.ప్రజలు అన్నీ గమనిస్తున్నారని.. ఓటమి భయం కేసీఆర్కు బాగా పట్టుకుందని లక్ష్మణ్ తెలిపారు. తెలంగాణలో బీజేపీ ఒంటరిగానే పోటీ చేస్తుందని తెలిపారు.

## ధృడచిత్తంతో ముందుకు సాగాలి! (ఆధ్యాత్మిక చింతన )

తిరుమల,సెప్టెంబర్1 ఏకాగ్రతతో ఏదైనా పనిచేయాలంటే ముందుగా దానిపై ఇష్టం పెంచుకోవాలి. దృఢమైన సంకల్పంతో మనిషి ఎప్పుడైతే సర్వశక్తుల్ని ఒక పనిమీద కేంద్రీకరిస్తాడో దాన్ని అప్పుడే అతడు విజయవంతంగా పూర్తి చేయగలుగుతాడు. వివేకానంద, గాంధీజీ జీవితాలే అందుకు ఉదాహరణలు. ఆధ్యాత్మిక ప్రయాణంలోనూ ఏకాగ్రతకు ఎనలేని ప్రాధాన్యం ఉంది. భక్తుడు ఎప్పుడైతే భగవంతుడి పట్ల ప్రేమను పెంచుకుంటాడో అప్పుడు అతడి మనసు భగవంతుడి గురించి ఆలోచించడం ప్రారంభిస్తుంది. ఎందుకంటే, మనం దేన్ని ప్రేమిస్తామో సహజంగా దానిమీదే మనసును ఏకాగ్రం చేస్తాం. మనసు దేనిపై ఏకాగ్రమవుతుందో దాని లక్షణాలే పుణికిపుచ్చుకొంటాం. భగవంతుడిపై మనసును ఏకాగ్రం చేసినప్పుడు భగవంతుడి లక్షణాలే జీర్ణించుకుంటాం. భగవద్గీత వాటినే దైవీ సంపద అని పేర్కొంది. హృదయ పవిత్రత, ఇంద్రియనిగ్రహం, దయ వంటి దైవీ లక్షణాలను భక్తుడు ఎటువంటి. శ్రమా లేకుండా పొందుతాడు. అప్పుడు ఆ భగవంతుడి కృప తప్పకుండా భక్తుడిపై వర్షిస్తుంది!

# ఎల్ ఆర్ (లోడ్ రిలీఫ్) పేరుతో కరెంట్ కోతలతో ఎండుతున్న పంటలు.

ఆంధ్ర ప్రగతి మహానంది సెప్టెంబర్ 01:
సమయపాలన లేకుండా కరెంటు కోతలు ఆపై దోమల వాతలు విష జ్వరాలతో అల్లాడుతున్న రైతులు ప్రజలు విద్యార్థిని విద్యార్థులు చిన్న పిల్లలు ఒకవైపు వర్షాలు లేక ఎండలు మండుతుంటే మరోవైపు సమయపాలన లేకుండా కరెంటు కోతలతో రైతుల నడ్డి విరుస్తున్నారు

రైతులకు నాణ్యమైన పగలు 9 గంటల కరెంటు అందిస్తామని గొప్పలు చెప్పుకోవడమే కానీ కనీసం మూడు గంటలు కూడా ఇవ్వలేకపోతున్నారంటే వారి చేతకానితనానికి నిదర్శనం.ఈ రాష్ట్ర ప్రభుత్వం వర్షాకాలంలోనే కరెంటు సక్రమంగా అందించ లేకుంటే వచ్చే ఎండాకాలంలో పరిస్థితి ఎలా ఉంటుందో ఒకసారి ఆలోచించుకోవాలి అవగాహన లేని వ్యక్తులకు ఒక్క ఛాన్స్ పేరుతోఅవకాశం ఇస్తే రాష్ట్రంలో 85% ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలే ఇబ్బందులకు గురవుతున్నారు అన్నది అక్షర సత్యం రాష్ట్రవ్యాప్తంగా బడుగు బలహీన వర్గాలు పగలంతా కష్టపడి రాత్రులు ఇల్లు



చేరుకొని నిద్రకు ఉపక్రమిస్తారు మరి అలాంటిది రాత్రులే సమయపాలన లేకుండా కరెంట్ కట్ చేస్తే పేదల జీవితాలు ఎలా ఉంటాయో ఒక్కసారి ఆ గుడిసెలలో నిద్రిస్తే వారికి తెలుస్తుంది

బలిసినోడు ఇన్వేటర్ తో సోలార్ తో కాలం వెళ్ళదీస్తే లేనోడు కరెంటు నమ్ముకుని ఉంటాడు సక్రమంగా కరెంట్ అందించాలని అధికారులకు నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నాంఇకనైనా అధికారులు నాయకులు తమ తప్పిదాలను తెలుసుకొని విద్యుత్ సక్రమంగా సరఫరా చేయాలని అలాకాకుండా ఎల్ ఆర్ (లోడ్ రిలీఫ్ )పేరుతో కాలయాపన చేస్తే జిల్లా వ్యాప్తంగా ఉన్న సబ్ స్టేషన్లను ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నాం.

# నల్లజర్ల లో కల్లుగీత కార్మికులతో సమావేశం అయిన నారా లోకేష్

ఆంధ్ర ప్రగతి గోపాలపురం సెప్టెంబర్ 1:
ప్రమాదకరమైన వృత్తి చేస్తున్నాం. నిత్యం ప్రమాదాల పాలు అవుతున్నాం. జగన్ ప్రభుత్వం వచ్చిన తరువాత సాయం, భీమా అందడం లేదు. పని లేని సమయంలో కల్లు గీత
కార్మికులకు సహాయం అందించాలి.
లిక్కర్ షాపుల్లో మాకు హక్కు కల్పించాలి. కనీసం 20 శాతం షాపులు మాకు కేటాయించాలి.
బిసి లని అనేక కేసులు పెట్టి వేధిస్తుంది వైసిపి ప్రభుత్వం. అమర్నాథ్ గౌడ్ ని కిరాతకంగా చంపేసారు. బయటకి వెళ్ళాలి అంటేనే ఎవరు దాడి చేస్తారో అని భయం వేస్తుంది. మా ఇంట్లో మహిళల్ని బయటకి పంపాలి అన్నా భయపడుతున్నాం.
జగన్ ప్రభుత్వం మమ్మలని వేధిస్తుంది. అక్రమ కేసులు పెట్టి నరకం చూపిస్తున్నారు. జే బ్రాండ్లు అమ్ముకోవడానికి జగన్ మా పొట్ట కొడుతున్నాడు.
ఒక్క అవకాశం ఇస్తే జగన్ రాష్ట్రాన్ని నాశనం చేసాడు. కల్లు గీత కార్మికులు జగన్ బాధితులే.
తాటి, ఈత చెట్లు పెద్ద ఎత్తున పెంచడానికి ప్రభుత్వం సహాయం అందించాలి.
విదేశీ విద్య పథకం జగన్ రద్దు చేయడం వలన మా పిల్లలు విదేశాల్లో చదువుకోవడానికి లేకుండా చేసాడు.
కల్లు గీత కార్మికులకు
నాలుగు నెలల్లో సీజన్ ఉండదు. ఆ సమయంలో ప్రభుత్వమే సహాయం అందించాలి.
బిసిలకు రాజకీయ, ఆర్థిక స్వాతంత్ర్యం ఇచ్చింది టిడిపి.
ఎన్టీఆర్ గారు బిసిలకు 24 శాతం రిజర్వేషన్లు అమలు చేశారు.
చంద్రబాబు గారు బిసిలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేశారు.
దేవేందర్ గౌడ్ గారిని ఉమ్మడి రాష్ట్రంలో హోంమంత్రి ని చేసిన ఘనత టిడిపి ది. నవ్యాంధ్ర లో కేఈ కృష్ణ మూర్తి గారిని ఉప ముఖ్యమంత్రి చేసాం.
కల్లు గీత కార్మికుల కోసం ఫెడరేషన్ ఏర్పాటు చేసింది టిడిపి. రూ.105 కోట్లు ఖర్చు చేసాం.
ఆదరణ పథకంలో భాగంగా పనిముట్లు, టూ వీలర్ లు అందజేసాం.
తాటి చెట్లు పెంచడానికి సహకారం అందించింది టిడిపి ప్రభుత్వం.
కల్లు గీత కార్మికుల కోసం ప్రత్యేక పాలసీ తీసుకొచ్చింది టిడిపి.
కల్లుగీత కార్మికుల కోసం భీమా అమలు చేసింది టిడిపి.
50 శాతం సబ్సిడీ తో 30 లక్షల రూపాయలు



వరకూ రుణాలు అందజేసింది టిడిపి ప్రభుత్వం.
కానీ మీరు ఎం చేశారు? పాలిచ్చే ఆవుని వద్దనుకొని తన్నే దున్నపోతు తెచ్చుకున్నారు.
జగన్ కార్పొరేషన్ ద్వారా ఒక్క రూపాయి రుణం అయినా ఇచ్చాడా?
ఒక్క టూ వీలర్ ఇచ్చాడా? మీకు పనిముట్లు అందజేసారా?
26 వేల మంది బిసిల పై అక్రమ కేసులు జగన్ ప్రభుత్వం పెట్టింది.
బిసి నాయకుల పై కేసులు పెట్టి వేధించారు.
అమర్నాథ్ గౌడ్ ని వైసిపి నాయకులు అత్యంత కిరాతకంగా హత్య చేశారు.
అక్క ని వేధిస్తున్న వెధవ ని అడ్డుకున్నాడు అనే అక్కసు తో అమర్నాథ్ గౌడ్ పై పెట్రోల్ పోసి తగలబెట్టారు.
అమర్నాథ్ గౌడ్ అక్క ని మా అమ్మ చదివిస్తున్నారు. అందుకే టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే బిసి రక్షణ చట్టం తీసుకొస్తాం.
న్యాయ పోరాటానికి అయ్యే ఖర్చు కూడా టిడిపి ప్రభుత్వమే భరిస్తుంది.
అమర్నాథ్ గౌడ్ కుటుంబాన్ని పెయిడ్ ఆర్టిస్టులు అని అవమానించారు వైసిపి నేతలు.
టిడిపి హయాంలో భీమా పక్కగా అమలు చేసాం. ప్రమాదంలో ఎవరైనా చనిపోతే వెంటనే ఆదుకున్నాం.
మత్స్యకారులకు ఎలా అయితే వేట విరామం సమయం లో సహాయం అందించామో అలాగే కల్లు గీత కార్మికులకు పని లేని సమయంలో సహాయం అందించే ఆలోచన చేస్తున్నాం. పార్టీలో చర్చించి త్వరలో నిర్ణయం తీసుకుంటాం.
చంద్రన్న భీమా పథకాన్ని తిరిగి అమలు చేస్తాం. 10 లక్షలు చేస్తాం అని గతంలోనే చంద్రబాబు గారు ప్రకటించారు. టిడిపి దానికి కట్టుబడి ఉంది.
చంద్రన్న భీమా పథకం పేరు వైఎస్ఆర్ భీమా అంటూ జగన్ పేరు మార్చాడు కానీ పథకాన్ని నిర్వీర్యం చేసాడు.
జగన్ సంపూర్ణ మద్యపాన నిషేదం అని ఇప్పుడు జే బ్రాండ్లు అమ్ముకుంటున్నాడు.
జే బ్రాండ్ లిక్కర్ కోసమే కల్లు గీత కార్మికుల పొట్ట కొట్టాడు జగన్. అనేక కేసులు పెడుతున్నాడు.
జగన్ బిసిల పై పెట్టిన అక్రమ కేసులు అన్ని టిడిపి అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది లోనే కేసులు ఎత్తేస్తాం.
టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే నీరా కేఫ్ లు ఏర్పాటు చేస్తాం. కల్లు గీత కార్మికుల ఆదాయం పెంచడానికి కృషి చేస్తాం.
జగన్ స్కూల్ ఫీజు రీయింబర్స్మెంట్, విదేశీ విద్య, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకాలను నాశనం చేసాడు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ మూడు పథకాలను తిరిగి మరింత పటిష్ఠంగా అమలు చేస్తాం.
జగన్ పిల్లలు విదేశాల్లో చదువుకోవచ్చు పేదల పిల్లలు విదేశాల్లో చదువుకోకూడదు అనడం దారుణం.
టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం.
టిడిపి అధికారంలో ఉన్నప్పుడు 6 లక్షల ఉద్యోగాలు వచ్చాయని వైసిపి ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా ప్రకటించింది.
జగన్ పాలనలో ఒక్క పరిశ్రమ కూడా రాలేదు.
చంద్రబాబు గారి హయాంలో కియా, ఫాక్స్ కాన్ లాంటి ఎన్నో కంపెనీలు వచ్చాయి.
చంద్రబాబు గారు విజనరీ.... జగన్ ఒక ప్రిజనరీ అందుకే ఏ కంపెనీ రాష్ట్రానికి రావడం లేదు.
టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే కుల వృత్తులను కాపాడతాం.
కల్లు గీత కార్మికులకు అన్ సీజన్ ఉన్న 4 నెలల సమయంలో వారిని ఆదుకోవడానికి పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం.
బిసి కార్పొరేషన్లు బలోపేతం చేస్తాం. దామాషా ప్రకారం నిధులు కేటాయించి ఆదుకుంటాం.

# కేసీఆర్ రాకతో పెరుగుతున్న మద్దతు

**- మాజీ జెడ్పీటిసి పడగల రాజేశ్వరరావు**

(పెన్ గన్ : సదాశివ నగర్)
తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కామారెడ్డి నుంచి పోటీ చేయనున్నట్లు ప్రకటించడంతో జిల్లాలో బిఆర్ఎస్ పార్టీకి మద్దతు రోజురోజుకు పెరుగుతుంది. తాజాగా కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం సదాశివనగర్ మండలం తుక్కోజి వాడి గ్రామంలో 55 మంది యువకులు స్వచ్ఛందంగా బిఆర్ఎస్ కు మద్దతు ప్రకటించారు.సబ్బండ వర్గాలకు సంక్షేమాన్ని విచ్చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ మూడోసారి కూడా అధికారంలోకి వస్తేనే మా బతుకులు మారుతాయి అనే దృఢ సంకల్పంతో యువకులు ముందుకు వస్తున్నారు. ఎల్లారెడ్డి నుంచి బిఆర్ఎస్ అభ్యర్థి జాజాల సురేందర్ గారిని భారీ మెజార్టీతో గెలిపించాలని పట్టుదలతో ఉన్నామని అన్నారు. ఈ మేరకు శుక్రవారం 55 మంది యువకులు



సంతకాలు చేసిన తీర్మానంకాపీని సదాశివ నగర్ మాజీ జెడ్పీటిసి పడిగేల రాజేశ్వరరావు వద్దకు వచ్చి ఐదుగురు యువకులు పత్రాలు అందజేశారు.వెంటనే మాజీ జడ్పీటీసీ ఎమ్మెల్యే జజాల సురేందర్ తో చరవాణిలో సమాచారం అందజేయగా అందులోని యువకుడు బాలయ్య తో ఎమ్మెల్యే మాట్లాడి త్వరలో మి గ్రామం కు వచ్చి మి అందరిని కలుస్తానని మి నిర్ణయం హర్షించదగ్గ ది అని అన్నారు..పత్రాలు అందజేసిన వారిలో గైని బాలయ్య సాకలి బాలకృష్ణ కడుతల భాస్కర్ మ్యాదరి సుభాష్ గైని సంతోష్ పాల్గొన్నారు.



# రాష్ట్ర గవర్నర్ కుఘనంగా వీడ్కోలు పలికిన పాణ్యం ఎమ్మెల్యే కాటసాని .

ఆంధ్ర ప్రగతి కర్నూలు సెప్టెంబర్ 1:
మంత్రాలయం రాఘవేంద్ర స్వామి 352వ ఆరాధనోత్సవాలలో పాల్గొని కర్నూలు కు తిరిగి వచ్చిన అనంతరం ప్రభుత్వ అతిథి గృహం నుండి మధ్యాహ్నం 2:00 గం.లకు ఓర్వకల్లు విమానాశ్రయానికి బయలుదేరిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ రాష్ట్ర గవర్నర్ గారికి ఘనంగా వీడ్కోలు పలికిన మన ప్రియతమ నాయకులు,పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి
కర్నూలు వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.మద్దయ్య,కర్నూలు నగర మార్కెట్ యార్డ్ చైర్మన్ మీదివేముల ప్రభాకర్ రెడ్డి, కర్నూలు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వర రెడ్డి, జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్, ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, కర్నూల్ ఆర్డీవో హరి ప్రసాద్ తదితరులు గవర్నర్ వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆదేశాల మేరకు గొర్రెల పంపిణీ

చౌటకూర్)
సంగారెడ్డి జిల్లా చౌటకూరు మండల కేంద్రంలో శుక్రవారం రోజున ఆందోల్ నియోజకవర్గం స్థానిక ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆదేశాల మేరకు బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు చౌకంపల్లి శివకుమార్ మరియు గ్రామ సర్పంచ్ వీరమని మొగులయ్య చేతుల మీదుగా గొల్ల కాపరులకు గొర్రెల యూనిట్లను పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు కుల మతాలకు అతీతంగా తేడా లేకుండా అన్ని కులాల వారు అభివృద్ధే ధ్యేయంగా మన రాష్ట్రంలో ఎన్నో రకాల సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి పథకాలు అందరికీ అందేలా చూస్తున్నారని అందులో భాగంగానే గొర్ల కాపరులకు రెండవ విడత గొర్రెల పంపిణీ చేయడం జరిగిందని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు చౌకంపల్లి శివకుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో గొర్రె కాపర్ల సంఘం అధ్యక్షులు కోలుకూరి రవి, దూడలింగమయ్య, రాములు ,పెంటయ్య, దశరథ , గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభు లింగం గౌడ్ , పార్టీ సీనియర్ నాయకులు జాఫర్ , విద్య ప్రసాద్ ,చౌ ట కూ ర్ మండల యూత్ ఉపాధ్యక్షులు టి దేవయ్య , సోషల్ మీడియా కన్వీనర్ టి మోహన్ తదితరులు పాల్గొన్నారు.ఽ

# జర్నలిస్ట్ కాశీనాథ్ ను పరమార్శించిన మీడియా మిత్రులు



జోగిపేట/ ఆందోల్ )గురువారం రాత్రి ద్విచక్ర వాహనంపై పడి కాలు విరిగిపోవడంతో సంగారెడ్డిలో శ్రీచరిత హాస్పిటల్ లో ఉన్న జర్నలిస్ట్ కాశీనాథ్ ను ఆందోల్ నియోజకవర్గ మీడియా మిత్రులు పరామర్శించారు. జర్నలిస్ట్ కాశీనాథ్ కు అన్నివిధాల మేమున్నాం అంటూ ధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో మీడియా మిత్రులు ప్రదీప్ గౌడ్,తలారి నర్సింలు,అనిల్ చారి, జంగం శ్రీనివాస్, రమేష్,సాత్విక్ గౌడ్ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సహకారంతో సిసి రోడ్డు పనులు

ఆందోల్) 10వ వార్డులో స్థానిక ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్"సహకారంతో యాభై లక్షతో సిసి రోడ్లు డ్రైనేజీ పనులు జరుగుతున్నాయి. పనులను పర్యవేక్షించిన ఆందోల్ - జోగిపేట్ మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య
10వ వార్డ్ మాజీ కౌన్సిలర్ తుపాకుల సునీల్ కుమార్
సంగారెడ్డి జిల్లా ఆందోల్- జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో 10వ వార్డులో కొనసాగుతున్న సిసి రోడ్లు మురికి కాలువల పనులను ఈరోజు ఆ కాలనీ ప్రజలతోమున్సిపల్ చైర్మన్ పర్యవేక్షించడం జరిగింది. నాణ్యతతో కూడిన సిసి రోడ్లు డ్రైనేజీలు పనులు చేయించాలని ఆయనకాంట్రాక్టర్ ను ఆదేశించారు ఎక్కడైనా లోటు బాట్లు ఉంటే సరి చేసుకొని ఎవరికీ ఇబ్బంది కలగకుండా అందరి సహాయ సహకారాలతో సలహాలతోకూడిన పనులు చేయాల్సింది అన్నారు.ఎక్కడైనా లోపాలు ఉంటే ప్రజలు చెప్పిన వినకపోతే నేరుగా నాకు ఫోను ద్వారా గాని ఇంటి వద్దకు వచ్చి చెప్పాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆందోల్ -జోగిపేట్10వ వార్డు మాజీకౌన్సిలర్ తుపాకుల సునీల్ కుమార్, 10వ వార్డు బిఆర్ఎస్ పార్టీఅధ్యక్షులు కుసంగి శ్రీహరి, ఆత్మ కమిటీ డైరెక్టర్,ఎర్రగొల్ల మహేష్,11 వ వార్డ్ బిఆర్ఎస్ పార్టీఅధ్యక్షులు నాయికోటి అశోక్,10వ వార్డు కాలనీ ప్రజలు దానంపల్లి నరేష్, మహేష్, దచిందం కుమారస్వామి,మాసగోని రవి, మల్లేశం,బాయికాడి రమేష్,మురళి ఎండి మైబ్, రాజ మల్లయ్య, సులోచన, నర్సమ్మ,భాగమ్మ, సత్యమ్మ,తదితర కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# స్టేడియం ఆక్రమణ నిర్మాణం పై
# అధికారుల చర్యలు వుంటాయా?



-మున్సిపల్ కార్యాలయం గోడను ఆక్రమించిన చర్యలు నిల్. -మున్సిపాలిటీ ఎదురుగా నాలుగు దుకాణాలకు అనుమతులు వున్నాయా.

- రైతునగర్ వెంచర్లకు అనుమతుల వివరాలు గోప్యం. -పార్క్ జోన్ లలో నిర్మాణాలు కట్టవచ్చా.

-ఆత్మకూరు బస్ స్టాండ్ వద్ద రేకుల షెడ్ దుకాణాలకు అనుమతులు లేవట.

-అయిదు అంతస్తుల భవనాలు వెలుస్తున్నాయి. -కుడా అనుమతులు వున్నాయో లేదో కనుకోవాలంటే కష్టమే.

-సామాన్యులపై అధికారుల ప్రతాపం. -జగజ్జననీ నగర్,రైతు నగర్ లో ఇంటి పన్నులు అరకొర వసూళ్ళు.

ఆంధ్రప్రగతి నంద్యాల సెప్టెంబర్ 01:
నంద్యాల మున్సిపాలిటీ లోని అధికారులు సామాన్యులపై ప్రతాపం చూపిస్తున్నారు కానీ కోట్లాది రూపాయలు విలువ చేసే ప్రభుత్వ స్థలాలు అక్రమిస్తున్న చర్యలు తీసుకోకపోవడం లో ఆంతర్యం ఏమిటో అర్థం కాని పరిస్థితి.చెత్త పన్ను కట్టడం లేదని దాడులు చేసే అధికారులు కళ్ళ ముందే కనపడుతున్న ఆక్రమణల పై సీత కన్ను వేస్తున్నారు.ప్రభుత్వ నిబంధనల మేరకు పార్క్ జోన్ లలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని ఆదేశాలు వున్నా నంద్యాల లో పలు ప్రాంతాల్లోని పార్క్ జోన్ లలో అనధికార కట్టడాలు వెలుస్తున్నాయి.ప్రధానంగా బాలాజీ కాంప్లెక్స్,జగజ్జననీ నగర్ ప్రాంతాల్లో కొన్ని సర్వే నంబర్లు పార్క్ జోన్ లు వున్న విషయం తెలిసిందే.ప్రభుత్వ అనుమతులు లేకున్నాభారీ నిర్మాణాలు,వెంచర్లు వేస్తున్న అధికారులు అటువైపు చూడలేకోతున్నారు.కనీసం చేపట్టిన నిర్మాణాలకు గత రెండేళ్లుగా కొన్నిటికి ఇంటి పన్నులు వసూళ్లు చేయడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ నేపథ్యంలోనే బాలాజీ కాంప్లెక్స్ వద్ద చేపట్టిన అయిదు అంతస్తుల భవనం నిర్మాణంలో భారీ లంచం తీసుకొన్నారని కౌన్సిల్ లో దుమారం జరిగిన విషయం విదితమే.అక్కడే మరో నాలుగు భవనాలు వెలిసిన అధికారుల చర్యలు శూన్యం.తాజాగా పద్మావతి నగర్లో మున్సిపల్ స్టేడియం కు చెందిన కోట్లు విలువ చేసే స్థలంలో దాదాపు ఆరు సెంట్ల స్థలం ఆక్రమించుకొని దర్జాగా షెడ్డు వేసినా అధికారులు చర్యలు తీసుకుంటారో లేదో వేచిచూడాలి.సాక్షాత్తు మున్సిపల్ కార్యాలయం గోడను కలుపు కుంటు భారీ షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటుచేసిన అధికారులకు కనపడిందో లేదో.ఇటీవల మున్సిపల్ కార్యాలయం ఎదుట నూతనంగా నిర్మించిన నాలుగు దుకాణాలకు అనుమతులు లేవని తెలుస్తోంది.ఆత్మకూరు బస్టాండ్ సమీపంలో సుమారు 20 దుకాణాలు రేకుల షెడ్డు కు



అనుమతులు లేవని తెలుస్తోంది.మరో వైపు పాత విజయా బ్యాంక్ సమీపంలో 6 రేకుల షెడ్డు లు నిర్మించిన వాటికి అనుమతులు లేవని తెలుస్తోంది.నంద్యాల జిల్లా కావడంతో రోజు,రోజు కు ఇల్లు,దుకాణాలు,అపార్ట్మెంట్స్ వెలుస్తున్నాయి.ప్రధానంగా అపార్ట్మెంట్స్ కు జి ప్లస్ టూ కే అనుమతులు వుంటాయి.అపార్ట్మెంట్స్ సేఫ్ సైడ్ అని పై అంతస్తులు కొనుగోలు చేసిన వారికి ఇంటి పన్నులు రెట్టింపు కట్టాలని తెలియక కొనుగోలు చేసి బాధపడుతున్నారు.అపార్ట్మెంట్స్ కొనుగోలు చేసేవారు బిల్డర్స్ చెప్పే మాయమాటలు ఆకర్షితులు కాకుండా పూర్తి వివరాలు కనుక్కొని కొనుగోలు చేయండి.నంద్యాల పరిసర ప్రాంతాల్లో ల్యాండ్ కన్వర్షన్ చేయకుండా రంగు,రంగుల ఓచర్లు,అడునాతనమైన వసతులు అంటూ ప్రచారాలు చేస్తూ కొనుగోలు దారులను మోసం చేస్తున్నారు.ఇటీవల రైతునగర్ వెంచర్ లపై సోషల్ మీడియా లో కథనాలు రావడంతో అధికారులు ముక్కుబడిగ కొద్దిరోజులు హడావిడి చేశారు.షరా మామూలే అన్న విధంగా వెంచర్ల యాజమాన్యాలు నిర్మాణాలు చేపడుతున్నారు.మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు రైతు నగర్లో కొన్ని వెంచర్ల కు అనుమతులు లేవని గుర్తించి నోటీసులు ఇచ్చారు.ప్రజలు రైతు నగర్ లో ప్రస్తుతం నిర్మాణంలో వున్న ఈ వెంచర్లలో కొనుగోలు చేసేవారు ప్రభుత్వ అనుమతులు వుంటేనే కొనుగోలు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.సాయి కుటీర్,సాయి తేజా,ప్రసాద్ వెంచర్,రంగనాథ్ వెంచర్,బృందావన కాలనీ వెనుకవైపు,శ్రీ సాయి టెంపుల్ ఎదురుగా,పద్మావతి నగర్, ఉరుకుంద బిల్డర్స్,సాయి ఈశ్వర్ నగర్ తో పాటు హైవే కు అటువైపు వున్న ఓ బడా నేతకు సంభందించిన వెంచర్ లో నాలుగు ఇళ్లకు మాత్రమే అనుమతులు వున్నట్లు తెలుస్తోంది.ప్రజలు ఇల్లు,దుకాణాలు,అపార్ట్మెంట్స్,వెంచర్ లలో కొనుగోలు చేసే వారు పంచాయితీ కానీ మున్సిపాలిటీ అనుమతులు వున్నాయో లేదో చూసి కొనుగోలు చేసుకుంటే ఎలాంటి ఇబ్బందులూ ఉండవు.మరో వైపు రైతు నగర్ సమీపంలో వక్ఫ్ బోర్డ్ స్థలాలు అగ్రిమెంట్ ద్వారా కొందరు కొనుగోలు చేసి ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిందే.ఇటీవల ఓ షాపింగ్ కాంప్లెక్స్ ను అధికారులు నేలమట్టం చేసిన విషయం అందరికి తెలిసిందే.ప్రభుత్వ నిబంధనల మేరకు 7 సెంట్లు లో నిర్మాణాలు చేపడితే మున్సిపల్ టౌన్ ప్లానింగ్ పరిధిలో కి వస్తుంది.అంతకు మించి ఎక్కువ స్థలం లో నిర్మాణాలు చెపడితే కుడా పరిధిలోకి వస్తుంది.జిల్లా కావడంతో అపార్ట్మెంట్స్ వెంచర్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. నంద్యాల జిల్లా అయ్యి ఏడాది గడుస్తున్న కుడా కార్యాలయం లేకపోవడంతో ప్రజలు అనుమతులు కోసం కర్నూల్ లోని కుడా కార్యాలయంలో సంప్రదించాల్సిన అవసరం వుంది.నంద్యాల,నంద్యాల శివార్లలో ఎన్నో వెంచర్లు,అపార్ట్మెంట్స్ వెలుస్తున్నాయి అనుమతులు వుండి కడుతున్నారో,లేకుండా కడుతున్నారో అంతా గొప్యమే.నంద్యాలలో మున్సిపల్ రెవెన్యూ అధికారుల నిర్లక్షం వల్ల ఏడాదికి కోట్లాది రూపాయలు ఇంటి పన్నులు వసూళ్లు చేయడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.మున్సిపల్ ప్లానింగ్ సెక్రెటరీ,రెవెన్యూ సెక్రెటరీ ల నిర్లక్షం వహిస్తున్నారని కౌన్సిల్ లో చర్చ వచ్చిన విషయం తెలిసిందే.అధికారులు ఇప్పటికైనా సామాన్యులపై ప్రతాపం చూపకుండా ఆక్రమణలు,ఇంటి పన్నుల వసూళ్లపై దృష్టిపెడితే అభివృద్ధి పురకలు వేస్తుంది.అధికారులు,నేతలు స్పందిస్తారో లేదో వేచిచూద్దాం.

## రాయలసీమ జిల్లాల్లో పెండింగ్ ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలి.

### -సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ డిమాండ్

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 01:
పెండింగ్ ప్రాజెక్టులు కూడా పూర్తి చేయలేని అసమర్థ ప్రభుత్వం జగన్ ప్రభుత్వమని, రాయలసీమ జిల్లాల్లోని ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ డిమాండ్ చేశారు. రాష్ట్రాన్ని రక్షించండి.. దేశాన్ని కాపాడండి అనే నినాదంతో ఆగస్టు 17 నుండి విశాఖ నుండి ప్రారంభమైన బస్సు యాత్ర శు క్రవారం నంద్యాలకు చేరుకుంది. ఈ సందర్భంగా నూనెపల్లె వద్ద ఏఐఎస్ఎఫ్, వైఎఫ్ యువజన సంఘం నాయకుల ఆధ్వర్యంలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీతో బస్సు యాత్రకు ఘన స్వాగతం పలికారు. స్థానిక పద్మావతి నగర్ నుండి సిపిఐ శ్రేణులు పెద్ద సంఖ్యలో కదిలి వచ్చి ర్యాలీగా మున్సిపల్ టౌన్ హాల్ వద్దకు చేరుకున్నారు. టౌన్ హాల్ వద్ద పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఏ గఫూర్, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు ఓబులేసు, రాష్ట్ర కార్యవర్గసభ్యులు
రామాంజనేయులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తులసి రెడ్డి రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి తదితరులకు నంద్యాల జిల్లా సిపిఐ పార్టీ తరఫున ఘన స్వాగతం పలికారు. వారికి పూలమాలలు వేసి,హారతులు ఇచ్చి వేదిక వద్దకు తోడుకొని వెళ్లారు. అనంతరం సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు రామాంజనేయులు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర స్థాయి సదస్సులో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ మాట్లాడుతూ సిపిఐ ఆధ్వర్యంలో ప్రతి ఎకరాకు సాగునీరు, ప్రతి గ్రామానికి తాగునీటి సాధనకై బస్సు యాత్ర నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాల్లో పర్యటించి, ప్రస్తుతం రాయలసీమ జిల్లాల్లో పర్యటిస్తున్నట్లు తెలిపారు. సీఎం జగన్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి సాగునీటి ప్రాజెక్టులపై పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. కేంద్రం నిర్మించాల్సిన పోలవరం ప్రాజెక్టుకు నిధులు ఇవ్వకుండా ఎత్తు తగ్గించేందుకు ప్రయత్నిస్తుందని, తద్వారా మన రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతింటున్నాయని ఆరోపించారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిర్మిస్తేనే గోదావరి, కృష్ణా నదుల అనుసంధానం జరుగుతుందని, అప్పుడే శ్రీశైలం ప్రాజెక్టు ద్వారా నీళ్లు తీసుకునే అవకాశం ఉందన్నారు. ఉత్తరాంధ్ర, సుజల, స్రవంతి ప్రాజెక్టులకు నీళ్లు రావాలంటే పోలవరం పూర్తి కావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. 960 మెగా వాట్ల ఉత్పత్తి జరగాలంటే కూడా పోలవరం ప్రాజెక్టు పూర్తి కావాల్సిన అవసరం ఉందన్నారు. నేడు రాష్ట్రమంతా విద్యుత్ కోతలతో అల్లాడుతున్నారని, జగన్ చేతకాని దద్దమ్మలా కేంద్రాన్ని నిధుల కోసం ప్రశ్నించలేకపోతున్నారని ఆరోపించారు. కేంద్రం పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గిస్తుంటే ప్రధాని మోడీతో జగన్ ఎందుకు మాట్లాడలేకపోతున్నారని నిలదీశారు. రాష్ట్ర ప్రయోజనాలను ఆయన సొంత అవసరాలకు కేంద్రం వద్ద తాకట్టు పెడుతున్నారని, ఇటువంటి చేతకాని దద్దమ్మ సీఎం మనకు అవసరమా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా జగన్ ప్రభుత్వం ప్రాజెక్టులను పూర్తి చేసి రాయలసీమ ప్రాంతానికి త్రాగునీరు సాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫకృద్దిన్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జాన్సన్ బాబు, శివారెడ్డి, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు రాజేంద్ర, నక్కిలెనిన్ బాబు, ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు చంద్రనాయక్, పెంచలయ్య, మహిళా సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి దుర్గాభవాని, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ రఘురాంమూర్తి, మోట రాముడు, సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్, సహాయ కార్యదర్శి సోమన్న, సిపిఐ నాయకులు సుబ్బరాయుడు, శ్రీనివాసులు, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసులు, ధనుంజయుడు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రణత్ యాదవ్, నాగరాముడులతోపాటు ఆత్మకూరు ఆళ్లగడ్డ బనగానపల్లె నందికొట్కూరు మహానంది గోస్పాడు సిపిఐ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## రియల్ ఎస్టేట్ రాజకీయాలు చేస్తున్న ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలి

నారాయణ ఖేడ్) నియోజకవర్గం లో ప్రభుత్వ ఉద్యోగులుగా ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న కొందరు ఉద్యోగులు రియల్ ఎస్టేట్ రాజకీయాలు చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని లేకపోతే ప్రతిఘటన ఉద్యమం చేస్తామని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొతారి నర్సింలు హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో కొందరు ఉద్యోగులు రియల్ ఎస్టేట్ రాజకీయాలు చేస్తున్నారని ఆర్డీవో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ ఉద్యోగులు వారి విధులు నిర్వహించకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారం రాజకీయాలు చేస్తున్నారు అలాగే ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు బోధించాల్సింది పోయి రియల్ ఎస్టేట్ వ్యాపారం రాజకీయాలు చేస్తున్నారని అన్నారు విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులు పాఠశాలలకు రాకుండా పాఠశాలలకు సమయానికి సారంగా రాకుండా రియల్ ఎస్టేట్ చేస్తున్నారు ప్రభుత్వ ఉద్యోగులు రియల్ ఎస్టేట్ చేయొద్దని నిబంధనలు ఉన్న వాటిని లెక్కచేయకుండా భూదంద భూ వ్యాపారం చేసి విద్యార్థులకు ఉపాధ్యాయులు నష్టం చేస్తున్నారని. 2018 నుండి 2021 వరకు ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్. రుణాలు మంజూరు కావడం జరిగింది. మంజూరు కావడంతో కొందరు ఉపాధ్యాయులు బినాములను పెట్టుకొని కార్పొరేషన్ లబ్ధిదారుల దగ్గర రుణాలు రాకముందే 20 వేల నుండి 30 వేల వరకు వసూలు చేసిన తగాలు ఉన్నాయని అన్నారు వాళ్లకు రాజకీయాలు చేయాలని సోకుంటే ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయాలు చేయాలని హెచ్చరించారు అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని లేకపోతే వారిపై ప్రతిఘటన ఉద్యమం చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కె సతీష్ ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రవీణ్ సామాజిక కార్యకర్త అనుముల తుకారం ఆవాజ్ నాయకులు ఖలీద్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం

నారాయణ ఖేడ్) పవన్ కళ్యాణ్ అభిమానుల ఆధ్వర్యంలో నారాయణఖేడ్ బ్లడ్ డోనర్స్ సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుంది అని
పవన్ కళ్యాణ్ అభిమానులు తెలిపారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఏరియా ఆసుపత్రి ఆవరణలో
సమయం ఉదయం 10గంటలకు రక్తదానం చేసేవారు తమ తమ ఇంటి వద్దనే భోజనం చేసి రాగలరని మనవివిలేకరుల సమావేశంలోపవన్ కళ్యాణ్ అభిమానులు, కృష్ణ,నవీన్, పవన్, రమేష్, సిద్ధు,నారాయణఖేడ్ బ్లడ్ డోనర్స్ వ్యవస్థాపకులు ముజాహెద్ చిస్తీ,సభ్యులు సామాజిక కార్యకర్త ఓం ప్రకాష్, శివ బిరాధర్, తదితరులు పాల్గొన్నారు.